జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ఆదివారం 9 నవంబర్ 2025 www.prajajyothinews.com పేజీలు :10

## శంషాబాద్ విమానాశ్రయంలో
# ప్రయాణికులు ఆందోళన



వివరాలు 3లో..



## అభివృద్ధే లక్ష్యంగా పనిచేసే నాయకుడు
# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**
**రాజేంద్రనగర్ లో ఘనంగా**
**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు**
**కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన**
**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

రాజేంద్రనగర్, నవంబర్ 08 (ప్రజా జ్యోతి) అభివృద్ధే లక్ష్యంగా పనిచేసే నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవుపల్లి లోని ఎమ్మెల్యే నివాసంలో కేక్ కట్ చేసి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నిత్యం ప్రజల గురించి ఆలోచించి, అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అన్నారు. ఆ భగవంతుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండి, రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పదంలో తీసుకెళ్లేందుకు ఆ భగవంతుని ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు

వివరాలు3లో..

## వడ్డెరల సంక్షేమమే మా సంకల్పం
# సీతక్క, పొంగులేటి

**కుత్బుల్లాపూర్ నవంబర్ 8(ప్రజా జ్యోతి)** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని బోరబండ జయశంకర్ కమ్యూనిటీ హాల్లో జాతీయ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో వడ్డెరల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.

8లో..



## పట్నం రాజేందర్ రెడ్డి ఆశయ సాధనకు కృషి చేద్దాం

- తెలంగాణ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య



6లో..

# చందానగర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుక

### - మిరియాల ప్రీతం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం ఘనంగా నిర్వహించారు



**శేరిలింగంపల్లి, నవంబర్ 08 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం లోనిచందానగర్ లో పేదవాసులతో కలిసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకను ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమం మిరియాల ప్రీతం ఆధ్వర్యంలో జరిగింది. బస్తీ ప్రజలు,సామాజిక కార్యకర్తలు పాల్గొని,కేక్ కటింగ్ నిర్వహించారు. అనంతరం, ప్రతి ఒక్కరికి బిర్యానీ పార్సెల్ పంపిణీ చేశారు. మిరియాల ప్రీతం మాట్లాడుతూ...తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి చేపట్టటం రాష్ట్ర ప్రజలకు అదృష్టంగా భావించాలి. ఆయన పాలనలో ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టు, చెరువుల సంరక్షణ వంటి ముందచూపు కార్యక్రమాలు ప్రవేశపెట్టారు. రానున్న తరాలకు ఎంతో లాభం చేకూరుస్తుంది. వచ్చే 10 సంవత్సరాల్లో ఆయన సీఎం పదవిలో కొనసాగాలని ఆశిస్తున్నాము, అని అభిప్రాయపడ్డారు. వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పరదేశి నాయుడు,చంద్రశేఖర్, టిల్లు, రాకేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కాలనీ అభివృద్ధికి కృషి చేస్తాను

### - కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర రెడ్డి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** హిల్ కాలనీ లోని చంద్రశేఖర్ ఆజాద్ క్రాంతి సాంగ్ కమ్యూనిటీ హాల్లో ఫ్లోరింగ్ వర్క్స్, కాంపౌండ్ వాల్ హైట్ ఎక్స్టెన్షన్ మరియు పిల్లలు ఆట వస్తువులు ఏర్పాటు  పనులను వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి  శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం నివాసుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. జగదీష్ గుప్తా, ప్రధాన కార్యదర్శి కొలిశెట్టి సంజయ్ కుమార్. అసోసియేట్ ప్రెసిడెంట్ బీరం శ్రీధర్, ఉపాధ్యక్షులు ఎంపీ నరసింహారాజు, సంయుక్త కార్యదర్శి కట్టం క్రాంతి గౌడ్, కార్యనిర్వాహక కార్యదర్శి సాయికిరణ్ గౌడ్, సత్యనారాయణ వనస్థలిపురం సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు పి రామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి  ఎం. రాంప్రసాద్, కోశాధికారి కీసర కృష్ణారెడ్డి, ఆజాద్ క్రాంతి సభ్యులు బాలు, గణేష్, పాండురంగారెడ్డి, కరుణాకర్ రెడ్డి, లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**బోయిన్‌పల్లి, నవంబర్ 8 (ప్రజాజ్యోతి):** న్యూ బోయినపల్లిలో శుక్రవారం కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ, మన రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన రేవంత్ రెడ్డి పేదల సంక్షేమం కోసం ఆరు గ్యారంటీ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్నారు అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాల్యాద్రి, హరికృష్ణ, కుమార్, రాజు కిన్నెర, ముకేశ్ యాదవ్, వరప్రసాద్, యాదగిరి, సత్యనారాయణ, సాయిబాబా యాదవ్, కరణ్ సింగ్, శశిరాజ్ యాదవ్, కృష్ణ, శశి తదితరులు పాల్గొన్నారు.

# ఐఐటి కాన్పూర్ యొక్క ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ సెల్

### - హైదరాబాద్‌కు ఫ్లాగ్‌షిప్ ఇండియన్ బిజినెస్ మోడల్ కాంపిటీషన్ అప్‌స్టార్ట్



**శేరిలింగంపల్లి, నవంబర్ 08 (ప్రజాజ్యోతి):** ఐఐటి కాన్పూర్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ సెల్, బెంగళూరుతో పాటు ఈరోజు హైదరాబాద్‌లో తన ఫ్లాగ్‌షిప్ స్టార్టప్ పిచింగ్ పోటీ అప్‌స్టార్ట్ 2025ను నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని టిఇసి హైటెక్ సిటీలో నిర్వహించారు. 13 కి పైగా స్టార్టప్‌లు, ఏంజెల్ ఇన్వెస్టర్లు,వెంచర్ క్యాపిటల్ సంస్థలు సహా ప్రముఖ ప్రముఖులు హాజరయ్యారు. పెద్ద అప్‌స్టార్ట్ నేషనల్స్‌లో భాగమైన హైదరాబాద్ ఈవెంట్, ఈ సంవత్సరం ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ సెల్,ఐఐటి కాన్పూర్ నిర్వహించిన రెండవ ఈవెంట్ నగరంలోని స్టార్టప్‌లకు మద్దతు ఇవ్వడం, వేగవంతం చేయడం సాధికారత కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇండియన్ బిజినెస్ మోడల్ పోటీగా వర్గీకరించబడిన హైదరాబాద్‌లోని అప్‌స్టార్ట్ 2025 నగర ఆధారిత వ్యవస్థాపకులకు ఏంజెల్ ఇన్వెస్టర్లు,వెంచర్ క్యాపిటల్ సంస్థ ప్రతినిధులకు 10 నిమిషాల పిచింగ్ సెషన్‌తో అవకాశం కల్పించింది. నగరం నుండి ఎంపిక చేయబడిన స్టార్టప్‌లు అనేక రౌండ్ల స్క్రీనింగ్ ద్వారా,తరువాత ముఖాముఖి మార్గదర్శక సెషన్‌ల ద్వారా వెళతాయి. ఇంకా, ఫైనలిస్టులు జనవరి 25, 2026న ఐఐటి కాన్పూర్ క్యాంపస్‌లో నిర్వహించబడే అప్‌స్టార్ట్ ఫైనల్స్‌లో కూడా పాల్గొంటారు . హైదరాబాద్‌లో జరిగిన ఫ్లాగ్‌షిప్ స్టార్టప్ పిచింగ్ పోటీలో వివిధ రంగాలకు చెందిన స్టార్టప్‌లు, ప్రముఖ పెట్టుబడిదారులు విసి లు, నవికర్ణ వెంచర్స్, హైదరాబాద్ ఏంజిల్స్, జిఎంఆర్, ఇంపెల్ వెంచర్స్, బిఎం క్యాపిటల్ ఫ్యామిలీ ఆఫీస్, కాస్పియన్ ఈక్విటీ, సక్సెస్‌సీడ్ వెంచర్స్, ఆహ్! వెంచర్స్, మరెన్నో పాల్గొన్నాయి. స్టార్టప్ పిచింగ్ పోటీతో పాటు,ఈ కార్యక్రమం వ్యవస్థాపకులకు ప్రత్యేకమైన మార్గదర్శకత్వం,నెట్‌వర్కింగ్ అవకాశాన్ని అందించింది. శనివారం హైదరాబాద్‌లో జరిగిన అధ్యాయం దేశ రాజధానిలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమం తర్వాత కూడా జరిగింది, ఇక్కడ వివిధ దశల అభివృద్ధి నుండి 23 కంటే ఎక్కువ స్టార్టప్‌లు పాల్గొన్నాయి, జిఎంఆర్ గ్రూప్, ఇన్‌ఫ్లెక్షన్ పాయింట్ వెంచర్స్, ఐఏఎన్ గ్రూప్, ఫిన్‌వోల్వ్, గ్రోఎక్స్ వెంచర్స్,ఇతరుల నుండి ఏంజెల్ ఇన్వెస్టర్లు విసి లు పాల్గొన్నాయి. పాల్గొన్న స్టార్టప్‌లు ఫిన్‌టెక్, హెల్త్ టెక్, డీప్ టెక్, వెబ్3 మరియు సైబర్ సెక్యూరిటీ వంటి వాటిలో వినూత్న ఆలోచనలను తీసుకువచ్చాయి.

# మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న అన్నప్రసాద కార్యక్రమం

### - హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్





**శేరిలింగంపల్లి, నవంబర్ 08 (ప్రజాజ్యోతి):** మూడు సంవత్సరం పూర్తి చేసుకొని నాల్గవ సంవత్సరంలోకి హెూప్ ఫౌండేషన్ అన్నప్రసాద  కార్యక్రమం. తమ హెూప్ ఫౌండేషన్ ఆద్వర్యంలో గత మూడు సంవత్సరాల క్రితం ప్రారంభించిన అన్న ప్రసాద ( భోజన ) కార్యక్రమం నేటితో మూడు సంవత్సారాలు ముగించుకొని నాల్గవ సంవత్సరంలోకి అడుగు పెట్టినట్లు హెూప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ వీజయ్ కుమార్ తెలిపారు . హెూప్ ఫౌండేషన్ ఆద్వర్యంలో చేపడుతున్న అన్నదాన ( భోజన ) కార్యక్రమం శనీవారం 157 వారంకు చేరుకపంది. కార్యక్రమంలో సూమారు 2200 మంది భోజనం కార్యక్రమంలో పాల్గొన్మారు. హెూప్ ఫౌండేషన్ సభ్యులు ఏలాంటి ఇబ్బందులు లేకుండ ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో పలువురు సంఘ సేవకులు తదితరులు పాల్గొన్నారు .

# జూబ్లీహిల్స్ వెంగళ్రావు నగర్ డివిజన్లలో జరిగిన కేటీఆర్ రోడ్ షో

### - జక్కిడి రఘువీర్ రెడ్డి

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** జూబ్లీహిల్స్ ఉపఎన్నికలలో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి శ్రీమతి మాగంటి సునీత గోపీనాథ్ మద్దతుగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్  కేటీఆర్  వెంగళ్రావు నగర్ డివిజన్ లో నిర్వహించిన రోడ్ షో కి మద్దతుగా మన మన్సూరాబాద్ డివిజన్  పార్టీ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి  పిలుపు మేరకు డివిజన్ పార్టీ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీగా వెళ్లి పాల్గొనడం జరిగింది. మన ప్రియతమ నాయకులు, ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి  ఇంచార్జ్ గా ఉన్న వెంగళ్రావు నగర్ డివిజన్ లో జరిగిన ఈ రోడ్ షో కి విశేష జన ఆదరణ లభించిందని అన్నారు. డివిజన్ ప్రజలందరూ హాజరై కేటీఆర్ ఘన స్వాగతం పలికి, పార్టీ అభ్యర్థికి మద్దతు తెలిపారు. ఈ ఉపఎన్నికలలో  పార్టీ అభ్యర్థికి భారీ మెజారిటీ రావాలని, జూబ్లీహిల్స్ లో టిఆర్ఎస్ జెండా ఎగరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి మన డివిజన్ నుండి తరలి వచ్చిన  పార్టీ సీనియర్ నాయకులకు, నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, యువతకు, అందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు



# శంషాబాద్ విమానాశ్రయంలో ప్రయాణికులు ఆందోళన

**వియత్నం వెళ్లాల్సిన విమానం సాంకేతిక లోపంతో నిలిపివేత**
**24 గంటలుగా విమానాశ్రయంలో 200 మంది ప్రయాణికులు పడికాపులు**
**ప్రయాణికులను పట్టించుకోని ఎయిర్‌లైన్స్ అధికారులు**
**ఎయిర్ లైన్స్ అధికారులతో ప్రయాణికులు వాగ్వివాదం**





**రాజేంద్రనగర్, నవంబర్ 08 (ప్రజా జ్యోతి)** 200 మంది ప్రయాణికులు ఆందోళన చేసిన ఘటన శంషాబాద్ విమానాశ్రయంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే శంషాబాద్ విమానాశ్రయం నుండి శుక్రవారం రాత్రి వియత్నం వెళ్లాల్సిన (%ఎచీ%-984) విమానం శనివారం ఉదయం 9 గంటల వరకు కూడా వెళ్లకపోవడంతో 200 మంది ప్రయాణికులు విమానాశ్రయంలో ఆందోళన దిగారు ఎయిర్లైన్స్ సిబ్బందిని విమానం ఎందుకు వెళ్లడం లేదని ప్రయాణికులు అడిగితే పొంతన లేని సమాధానం చెప్పడంతో తీవ్ర ఆగ్రహానికి ప్రయాణికులకు గురయ్యారు 24 గంటల సమయం అవుతున్న ఇప్పటివరకు కూడా విమానం ఎందుకు వెళ్లడం లేదంటే ఎయిర్ లైన్స్ సిబ్బంది సమాధానం దాటవేస్తున్నారని, కనీసం మహిళలు, చిన్నపిల్లలు ఉన్న వారికి సరైన అకామిడేషన్ కూడా ఏర్పాటు చేయలేదని అన్నారు. ఎయిర్లైన్స్ సిబ్బంది మాత్రం విమానంలో సాంకేతిక లోపం రావడంతోనే విమానాన్ని నిలిపివేశామని చెప్పి దాటవేస్తున్నారు. ఇప్పటికైనా ఎయిర్ లైన్స్ సిబ్బంది విమానాశ్రయ అధికారులు వియత్నం వెళ్లాల్సిన విమానం త్వరగా పంపించే విధంగా కృషి చేయాల,ని లేదంటే ప్రయాణికులకు వసతి కల్పించాలని డిమాండ్ చేశారు.

# నగరంలో సుభాన్ బేకరీ నూతన బ్రాంచ్ ప్రారంభం



**హైదరాబాద్, నవంబర్ 08 (ప్రజా జ్యోతి)** : ఎన్నో ఏళ్లుగా ఉస్మానియా బిస్కెట్లు, దమ్ కే రోట్ వంటి స్పెషల్ రుచులకు పేరు పొందిన సుభాన్ బేకరీ నగరంలోని సింధీ కాలనీలో తమ కొత్త బేకరీ, కేఫ్‌ను రసూల్ బీ సాహిబాతో కలసి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించినట్లు సుభాన్ బేకరీ ఎండీ సయ్యద్ ఇర్ఫాన్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ నూతన బ్రాంచ్ ద్వారా తమ సేవలను ప్రజలకు మరింత దగ్గర చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ లుక్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధే లక్ష్యంగా పనిచేసే నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**
**రాజేంద్రనగర్ లో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు**
**కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**





**రాజేంద్రనగర్, నవంబర్ 08 (ప్రజా జ్యోతి)** అభివృద్ధే లక్ష్యంగా పనిచేసే నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవుపల్లి లోని ఎమ్మెల్యే నివాసంలో కేక్ కట్ చేసి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నిత్యం ప్రజల గురించి ఆలోచించి, అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అన్నారు. ఆ భగవంతుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండి, రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పదంలో తీసుకెళ్లేందుకు ఆ భగవంతుని ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ధనుంజయ, ప్రేమ్ గౌడ్, సరికొండ వెంకటేష్, శ్రీధర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వెంకటేష్, గట్టయ్య, బొల్లా వెంకటేష్, ఓం ప్రకాష్, కొండల్, యాదగిరి, లక్ష్మారెడ్డి, సుధాకర్, అనిల్, కృష్ణ, సాయి రెడ్డి, పూల వెంకటేష్, ఉదయ్, ఎల్లప్ప, జగదీష్, స్వామి గౌడ్, యాదగిరి, నరసింహ యాదవ్, రవీందర్ ముదిరాజ్, రాజిరెడ్డి, శ్రీశైలం, మతిన్, శాకత్, హర్షద్, శరణమ్మ, వజ్రమ్మ ,శాంతమ్మ, పుష్పమ్మ, సుగుణ, గంగ తదితరులు పాల్గొన్నారు

# మన్సూరాబాద్ నుండి నాగోల్ నాలా పునరుద్ధరణ పనులు

**జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**మన్సూరాబాద్ నుండి నాగోల్ డివిజన్ వరకు సాగుతున్న నాలా పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయని ఇటీవల ఈ పనుల పురోగతిని స్వయంగా పరిశీలించిన జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ శాఖ అధికారులతో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..

మన్సూ రాబాద్ మెయిన్ రోడ్డు పై వర్షపు నీరు నిలిచిపోవడం వలనాహనదారులు మరియు పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు వివరించారు. దీనిని గమనించి వెంటనే అధికారులను ఆదేశించి, వర్షపు నీటి ప్రవాహాన్ని అడ్డుకుంటున్న పూడికను తొలగించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. దీని ఫలితంగా ఈ రోజు సంబంధిత హైడ్రా శాఖ సిబ్బంది పూడిక తొలగింపు పనులు ప్రారంభించగా, వర్షపు నీరు సాఫీగా నాలాలోకి వెళ్లేలా మార్గం సుగమమవుతోందని పేర్కొని స్పందించిన అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# రాష్ట్ర ముఖ్య మంత్రి ఏ రేవంత్ రెడ్డి కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు

**- శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు**

**శేరిలింగంపల్లి, నవంబర్ 08 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆశలు,ఆకాంక్షలను నెరవేర్చుతూ,ప్రజా పాలనకు ప్రతీకగా నిలుస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం చందానగర్ డివిజన్ పరిధిలోని బస్ స్టాప్ నందు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో ఎంబీసీ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ జెరిపేటి జైపాల్, నియోజకవర్గం నాయకులతో కలిసి పాల్గొన్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజాసేవలో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ప్రజల ఆశీర్వాదాలతో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ,ప్రజల సంక్షేమం కోసమే పని చేస్తున్న రేవంతన్న ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రతి అడుగు ముందుకు సాగాలని కోరారు. ఈ



కార్యక్రమములో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు,పెద్దలు,కంటెస్టెడ్ కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు,బ్లాక్ అధ్యక్షులు,డివిజన్ ఇన్చార్జులు,మైనారిటీ సోదరులు,లేబర్ సెల్ నాయకులు,మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు,సోదరీమణులు,యువ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు,సేవాదళ్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# గౌతమి నగర్ పార్క్ చుట్టూ ఉదయం కూడా స్ట్రీట్ లైట్లుల వెలుతురు



**శేరిలింగంపల్లి, నవంబర్ 08 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని చందానగర్ డివిజన్ గౌతమి నగర్ లో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఉదయము కూడా స్ట్రీట్ లైట్లు వెలుగు. ఓవైపు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక పరిస్థితి బాగా లేదని ఆవేదన చెందుతున్న విషయం అందరికీ తెలిసిందే.మన సర్కిల్ 21 ఎలక్ట్రికల్ అధికారులు నాకేం పోయిందిలే అని తమ విధులు నిర్వహించడంలో మీనం ఓషాలు లెక్కిస్తున్నారు. గౌతమీనగర్ పార్కు చుట్టూ రోడ్లు ఇలా పగలే వెలుగడం వారి పనితనాన్ని తెలియజేస్తున్నది. దీనికి పూర్తిగా సర్కిల్ 21 ఎలక్ట్రికల్ డీఈ బాధ్యత వహించాల్సి ఉంటుంది. వెంటనే డిప్యూటీ కమీషనర్ స్పందించాలని జనం కోసం అధ్యక్షులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి డిమాండ్ చేశారు.

# తెలంగాణ బలోత్సవం

## - ఐదవ పిల్లల జాతర ఘనంగా



**సికింద్రాబాద్, నవంబర్ 8 (ప్రజా జ్యోతి )** :తెలంగాణ బలోత్సవం పురస్కరించుకొని ఐదవ పిల్లల జాతర రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు, నిర్వాహకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ స్కూళ్ల నుంచి వచ్చిన విద్యార్థులు, విద్యార్థినీలు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడల పోటీలు, క్విజ్‌లు, సైన్స్ ప్రాజెక్టులు వంటి విభిన్న పోటీల్లో పాల్గొన్నారు. ముఖ్యంగా బోనగిరి సంజన కూచిపూడి, భరతనాట్యం వంటి భారతీయ సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు తో చిన్నారులను ఎంతో గా ఆకట్టుక ున్నాయి. ఎంతో ఉత్సాహభరితంగా సాగిన ఈ వేడుకల్లో పిల్లలు తమ ప్రతిభను ఆవిష్కరించి ఆనందభరిత వాతావరణాన్ని సృష్టించారు. పిల్లల చురుకుదనం, కళా ప్రదర్శనలు చూసి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమాలు చిన్నారుల్లో ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత, సామాజిక అవగాహన పెంపొందించడ ానికి దోహదపడుతాయని తల్లిదండ్రులు అభిప్రాయ ుపడ్డారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ప్రభుత్వాధికారులకు బోనగిరి సంజన తల్లిదండ్రులు బోనగిరి నరేష్ , బోనగిరి స్వప్న ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# శిల్పారామములో భరతనాట్య నృత్య ప్రదర్శన



**శేరిలింగంపల్లి, నవంబర్ 08 (ప్రజాజ్యోతి):** మాదాపూర్ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం తిల్లాన ఆర్ట్స్ అకాడమీ భరతనాట్య గురువర్యులు మాధవి మారేళ్ళపూడి శిష్య బృందం భరతనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. జయ జయ శంభో,అలరిపు, జతిస్వరం,నటేశ కౌతం,కమల సులోచన, నిత్య కళ్యాణి, సింహాసనస్థితే,రారా వేణు,తిల్లాన అంశాలను అదితి,అభిజ్ఞ,అన్విత, అన్వి, అమృత,అంశు మాల,ఆరాధ్య,అస్మి,దియా,దివిష, దీక్ష,ాత్రిష్ట,దీక్ష,హరిప్రియ,చార్వి,ఇషితా,లోషిత, శామృద్ధి, సింధూజ,సన్నిధి, మేధాశ్రీ లు ప్రదర్శించి మెప్పించారు.

## చామల కిరణ్ కుమార్ రెడ్డి తో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న టిపిసిసి మెంబర్ దేప భాస్కర్



**మహేశ్వరం, నవంబర్ 08,(ప్రజా జ్యోతి)**జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తో కలిసి టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ గెలిపే లక్ష్యంగా ప్రచారం నిర్వహించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం సోమాజిగూడ డివిజన్ ఎల్లారెడ్డి గూడలోని ప్రచారంలో భాగంగా సమావేశంలో పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఏనుగు జంగారెడ్డి, ఏఎంసీ చైర్మన్ కృష్ణా నాయక్, సరికొండ బ్రదర్స్, ఏఎంసీ డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు సమత,యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీను నాయక్,పాండు గౌడ్, కత్తుల వెంకటేష్, వెంకటేష్ గౌడ్,పాండు రంగా రెడ్డి, బాల్ రాజు, అప్పారావు, నవీన్ మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ ఐక్యవేదిక కార్యవర్గ సమావేశంలో ప్రధాన కార్యదర్శిగా బండి రామకృష్ణ గౌడ్

## - నియామక పత్రం అందించిన రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్

**శేరిలింగంపల్లి, నవంబర్ 08 )ప్రజాజ్యోతి)**: తెలంగాణ రాష్ట్ర బీసీ కులాల బీసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం జరిగింది. భవిష్య ప్రణాళిక సమాలోచనలు రాబోవు సంస్థ గత స్థానిక ఎన్నికలు జిహెచ్ఎంసి మున్సిపల్ ఎన్నికల గురించి సుదీర్ఘంగా చర్చించటం జరిగింది అధికారమే అంతిమ లక్ష్యంగా బీసీలు అందరూ ఏకమై ఐకమత్యంతో ఎస్సీ ఎస్టీ మైనార్టీల సహకారంతో బహుజన రాజ్యాధికారం సాధించాలని కార్యవర్గ సమావేశంలో తీర్మానించడం జరిగింది విద్యా ఉద్యోగం ఉపాధి, వైద్యం లక్షలు లక్షల ఖర్చు ఉన్నందున, ఉచిత విద్య ఉచిత వైద్యం కల్పించాలని పేదరిక నిర్మూలనలో భాగంగా రోటి కప్పుడా మఖాన్ ఉపాధి ద్వారా కల్పించాలని ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగింది. కార్యవర్గం సమీకరణలో భాగంగా తెలంగాణ రాష్ట్ర బీసీ కులాల బిసి సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బండి రామకృష్ణ గౌడ్ ని నియమించి, నియామక పత్రం ను అధ్యక్షులైన బేరి రామచందర్ యాదవ్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యవర్గ సమావేశంలో అధ్యక్షులు బేరి



రామచంద్ర యాదవ్ తో పాటు బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ వనపర్తి జిల్లా గొర్రెల మేకల పెంపకం దారుల అధ్యక్షులు మధు యాదవ్, ప్రధాన కార్యదర్శి బండి రామకృష్ణ గౌడ్, అతిథిగా వచ్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డప్పు కొట్టు హరిబాబు, పాములేటి యాదవ్,సినీ ఆర్టిస్ట్ లక్ష్మీనారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం చేసిన కందుకూరు మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి



**మహేశ్వరం, నవంబర్ 08,(ప్రజా జ్యోతి)** ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ గెలుపు కోసం కందుకూరు మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి ఇంటింటి ప్రచారం చేశారు. మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి కిచెన్న గారి లక్ష్మారెడ్డి పిలుపు మేరకు జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా, నేడు కందుకూరు మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి గూడ డివిజన్ లో ప్రచారం నిర్వహించడం జరిగింది. మహేశ్వరం నియోజకవర్గం నుండి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోధ పాండురంగారెడ్డి, సురసాని వీరారెడ్డి, ఏ ఎం సి డైరెక్టర్ ప్రశాంత్ కుమార్, కందుకూరు గ్రామ శాఖ అధ్యక్షులు గాదె కుమార్, డైరెక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి,సూరసాని గోపాల్ రెడ్డి, అధిక సంఖ్యలో కార్యకర్తలు వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా లిబొక్క జంగారెడ్డి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ విజయం కోసం ప్రతి డివిజన్‌లో డోర్ టు డోర్ ప్రచారం నిర్వహిస్తామని, ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి, కాంగ్రెస్ గెలుపు కోసం సమష్టిగా కృషి చేస్తాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు జిల్లాలు, నియోజకవర్గాలు మరియు డివిజన్‌ల నుండి వచ్చిన అధ్యక్షులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా ఇనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



కేశంపేట నవంబర్ 8 (ప్రజా జ్యోతి) కేశంపేట మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అనుమగల్ల రమేష్ ఆధ్వర్యంలో సీఎం ఇనుముల రేవంత్ రెడ్డి పుట్టిన రోజు సంబరాలుకేశంపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఎదురుగా కేక్ కట్ చేసి ప్రజలకు పంపిణీ చేశారు అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు పుట్టినరోజు వేడుకల్లో సీనియర్ నాయకు లు,కార్యకర్తల ఆధ్వర్యంలో కేశంపేట చౌరస్తా లో టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు,కార్యకర్తలు, పాల్గొని నాయకులు మాట్లాడుతూ నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రజలకు మరింత సేవలు అందించే విధంగా సుభిక్షంగా ఉండాలని మంచి ప్రజాపాలన అందించేందుకు,రాబోయే కాలంలో కూడా ప్రజల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రాన్నిఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు రేవంత్ రెడ్డికి మరింత కృషి చేసే విధంగా ఆయురారోగ్యాలను ఇవ్వాలని భగవంతుని కోరారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు %గ్రుజ% విశాల శ్రవణ్ రెడ్డి,కరుణాకర్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి,గిరి,డైరెక్టర్లు భాస్కర్ గౌడ్,కరుణా కర్,శ్రీకాంత్ రెడ్డి,వెంకటేష్,పర్వతాలు,రావుల పెంటయ్య,నర్సిం లు,మనోహర్ ,రాములు,జంగయ్య,కృష్ణయ్య,అమీంగ్,రాగవేందంగ్,నాగేష్,పాండు, భీమయ్య, ప్రకాష్,గోపాల్,శ్రీకాంత్,హరీష్,నరేందర్,రాజేష్,ముత్యాలు,మహిళా అధ్యక్షురాలు రాణి,అనసూయమ్మ తదితరులు పాల్గొన్నారు



# చిన్నారులకు బాసటగా

- రూ.లక్ష ఆర్థిక సాయం అందించిన లోంక శ్రీనివాస్ గౌడ్
- రూ.20 వేలు, నిత్యవసర సరుకులు అందించిన విగ్నేష్ గౌడ్





**చేవెళ్ల నవంబర్ 08 (ప్రజా జ్యోతి):**మిర్జాగూడ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాద ఘటనలో తల్లిదండ్రులను కోల్పోయి అనాథలైన చిన్నారులకు గొల్లపల్లి మాజీ సర్పంచ్ లోంక శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ నేత కందికొండ విగ్నేష్ గౌడ్ బాసటగా నిలిచారు. నవంబర్ 2 వ తేదీన ఆర్టీసీ బస్సు టిప్పర్ లారీ ఢీకొన్న ఘటనలో 19 మంది మృతి చెందిన విషయం విధితమే. ఈ ప్రమాదంలో వికారాబాద్ జిల్లా యాలాల్ మండలం హాజీపూర్ గ్రామానికి చెందిన బంధప్ప లక్ష్మి దంపతులు మరణించారు. ఈ దంపతులకు భవాని, శివ లీల ఇద్దరు ఆడపిల్లలు. తల్లిదండ్రులు మృతి చెందడంతో ఇద్దరు పిల్లలు అనాథలుగా మారారు. ఈ విషయాన్ని చేవెళ్ల సామాజిక మాధ్యమంలో చేసిన పోస్టుకు కొందరు వృధార స్వభావులు తమకు తోచిన సహాయం చేసేందుకు ముందుకు వచ్చారు.

అందులో భాగంగా చేవెళ్ల మండలం గొల్లపల్లి గ్రామ మాజీ సర్పంచ్ లోంక శ్రీనివాస్ గౌడ్ చిన్నారులకు లక్ష రూపాయలు ఆర్థిక సాయం, అందించగా అదే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నేత విగ్నేష్ గౌడ్ 20 వేలు నిత్యవసర సరుకులు హాజీపూర్ గ్రామానికి వెళ్లి చిన్నారులను కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. .. బస్సు ప్రమాద ఘటన చాలా బాధాకరమని మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనాథలైన భవాని శివలీల చిన్నారులకు తమకు తోచిన సహాయం అందజేశామని చిన్నారుల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి మానవత్వంతో ఆదుకోవాలన్నారు. మరి కొంతమంది తమకు తోచిన విధంగా ఫోన్ పే ద్వారా చిరు సహాయాన్ని అందించారు. చిన్నారులకు శ్రీనివాస్ గౌడ్, విగ్నేష్ గౌడ్ ల సేవా భావం మనస్ఫూర్తితో చేసిన సహాయాన్ని పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఊరెళ్ళ మాజీ సర్పంచ్ ఎండి జహంగీర్,మహేష్ గౌడ్,గ్రామస్తులు, పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే వ్యక్తి మృతి

- నిండు ప్రాణాన్ని బలిగొన్న విద్యుత్ షాక్



యాచారం, నవంబర్ 08 (ప్రజాజ్యోతి): విద్యుత్ షాక్ ఓ నిండు ప్రాణాన్ని బలిగొంది. శనివారం సిఐ నందీశ్వర్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మర్రిగూడ మండలం అజిలాపూర్ కు చెందిన మాధగోని వెంకటేశ్వర్లు గౌడ్ (40) మాల్ లో ఇంటి నిర్మాణం చేపడుతున్నాడు. అయితే ఈ క్రమంలో శనివారం మధ్యాహ్నం 12:30కి ఇంటి నిర్మాణ పనుల్లో భాగంగా వెంకటేశ్వర్లు గౌడ్ ఇంటి పైకి ఎక్కి నీళ్లు కొడుతుండగా ప్రమాదవశాత్తు 11 కెవి విద్యుత్ వైర్ తగిలి షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందారు. సంఘటన జరిగిన స్థలానికి పోలీసులు చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తమై ఇబ్రహీంపట్నం తరలించారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే వెంకటేశ్వర్లు గౌడ్ మృతి చెందారని బంధువులు కుటుంబీకులు ఆరోపించారు. మృతుని భార్య లక్ష్మీదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## జాతీయస్థాయి వాలీబాల్ టోర్నీకి నాగచైతన్య ఎంపిక



**చేవెళ్ల నవంబర్ 08(ప్రజా జ్యోతి):** జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు నాగచైతన్య ఎంపికయ్యారు. 69 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 17 జాతీయస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ కు తెలంగాణ వాలీబాల్ జట్టు నుంచి జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఆలూరు గ్రామానికి చెందిన నాగచైతన్య ఎంపికయ్యారు. నాగచైతన్య తల్లిదండ్రులు పద్మ విట్టలయ్య ప్రభుత్వ ఉపాధ్యాయులు. ప్రస్తుతం నాగచైతన్య ఆదిభట్ల నారాయణ పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. తల్లిదండ్రుల దీవెనలు పాఠశాల మేనేజ్మెంట్ వ్యాయామ ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో వాలీబాల్ టోర్నమెంట్లో రాణిస్తున్నాడు. జాతీయస్థాయిలో జరిగే వాలీబాల్ టోర్నమెంట్ నవంబర్ 11వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో జరగనున్నాయి. నాగ చైతన్య భవిష్యత్తులో మంచి క్రీడాకారునిగా ఎదగాలని వారు కోరుకుంటున్నారు.

## విద్యార్థుల సమక్షంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న మాజీ వైస్ ఎంపీపీ గంగుల శమంతా ప్రభాకర్ రెడ్డి ఇందిరమ్మ కమిటీ మండల్ కోఆర్డినేటర్ యండి అఫ్జల్ బేగ్



**మహేశ్వరం, నవంబర్ 08,(ప్రజా జ్యోతి)**కందుకూర్ మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు టైగర్ ఏనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ గంగుల శమంతా ప్రభాకర్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ మండల్ కోఆర్డినేటర్ యండి అఫ్జల్ బేగ్ ఆధ్వర్యంలో విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డికి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.రేవంత్ అన్నా, మీ జీవితంలో ఆరోగ్యం, ఆనందం, అఖండ విజయం చేకూరాలని కోరుకుంటున్నామని అన్నారు.మీ నాయకత్వం లో తెలంగాణ మరింత అభివృద్ధి సాధించాలని కోరారు.ఈ కార్యక్రమం లో కందుకూరు మాజీ ఉప సర్పంచ్ గుండ్ర సుధాకర్ రెడ్డి,లయన్స్ క్లబ్ అధ్యక్షులు సూరసాని విట్టల్ రెడ్డి, సీనియర్ నాయకులు నర్సింహా,గడిగే రాములు గౌడ్, మర్ల రాములు యాదవ్, ఎగ్గిడి జగదీష్ కుర్మ, ఉపాధ్యాయులు భార్గవి, విమల,శ్రావణి, రమాదేవి, భవాని, అమృత, సుగుణ,మంజుల, అనురాధ, సద్గుణ, ప్రమోద, శ్రవంతి విద్యార్థులు పాల్గొన్నారు.

## సకాలంలో స్పందించిన పోలీసులు సుఖాంతమైన బాలిక మిస్సింగ్ మిస్టరీ..



**జవహర్ నగర్, నవంబర్ 08 (ప్రజాజ్యోతి):** మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నోబుల్ స్కూల్లో ఏడవ తరగతి చదువుకుంటున్న శృతిక అనే అమ్మాయి నిన్న సాయంత్రం తప్పిపోయిన సంఘటన స్థానికంగ సంచలనాన్ని సృష్టించిన సంగతి తెలిసిందే. అమ్మాయి తల్లితండ్రులు బంధువుల ఆక్రందన ప్రజలు ప్రజాసంఘాల ఆందోళనతో నోబుల్ స్కూల్ వద్ద వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. పేరెంట్స్ వద్ద నుండి పిర్యాదు తీసుకున్న జవహర్ నగర్ పోలీసులు కేసు ఫైల్ చేసి తమదైన శైలిలో దర్యాప్తు ముమ్మరం చేశారు. సిఐ సైదయ్య ఆధ్వర్యంలో ఎస్ ఐ వేణుమాధవ్ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి కేసును కొన్ని గంటల్లో ఛేదించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ వేణుమాధవ్ మీడియాతో మాట్లాడుతూ కుటుంబ కలహాలు మానసిక వత్తిడితో బాలిక జనగామ దగ్గరలోని ఇటిక్యాల అనే గ్రామంలో ఉన్న వారి బంధువుల ఇంటికి వెళ్లిందన్నారు. సీసీ కెమెరాలతో పాటు కాల్ డేటాను పరిశించి అమ్మాయి ఆచూకీ కనిపెట్టామని అన్నారు. ఆపై బాలికకు కౌన్సిలింగ్ ఇచ్చి వారి తల్లితండ్రులకు క్షేమంగా అప్పజెప్పామన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వాక్యాలు చేసిన కార్పొరేటర్ వెంటనే క్షమాపణ చెప్పాలి

- కాంగ్రెస్ నేత పులి శ్రీకాంత్ పటేల్ హెచ్చరిక



**బాలానగర్, నవంబర్ 08 (ప్రజా జ్యోతి) :**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఆర్ పార్టీ బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పులి శ్రీకాంత్ పటేల్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో శు క్రవారం ఎర్రగడ్డ డివిజన్ లో బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని దుర్భాషలాడి అనుచిత వ్యాఖ్యలు చేసిన వార్తా వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడాన్ని గమనించి బాలానగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పులి శ్రీకాంత్ పటేల్ స్పందించారు. శనివారం ఆయన ఇంట్లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సుమారు 30 వేల మెజారిటీతో చిన్న శ్రీశైలం యాదవ్ కుమారుడు నవీన్ యాదవ్ గెలవబోతున్నాడని, గెలుపు సంబరాలను బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి కార్యాలయం ముందు జరుపుకుంటున్నామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రిపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు ఈనెల 14లోపు క్షమాపణ చెప్పాలని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రానికి ఒక ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి, నీకు కూడా ఒక తండ్రి వలె భావించాల్సింది పోయి నోటికి వచ్చినట్లు మాట్లాడటం సరైన పద్ధతి కాదని ఆవేదన వ్యక్తం చేశారు.

# మంఖల్ గ్రామంలో ఘనంగా సిఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

## మంఖల్ గ్రామం 8వ వార్డు అధ్యక్షుడు తిండిపల్లి గిరి



**మహేశ్వరం, నవంబర్ 08,(ప్రజా జ్యోతి)**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మంఖల్ గ్రామం 8వ వార్డు అధ్యక్షుడు తిండిపల్లి గిరి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. మంఖల్ గ్రామంలో కేక్ కట్ చేసి ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని రాజకీయంగా ఎదుగుతూ మరెన్నో పదవులు సాధించాలని అందరికీ ఆదర్శంగా ప్రజల గుండెల్లో నిలిచిపోయే విధంగా ముఖ్యమంత్రిగా ఉండాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మంఖల్ గ్రామం 8వ వార్డు అధ్యక్షుడు తిండిపల్లి గిరి,బాకీ సాల్మన్ ఇందిరమ్మ కమిటి సభ్యులు కప్పల రాజు ఎస్సి సెల్ అధ్యక్షుడు తుక్కుగూడ మున్సిపాలిటీ,కామొల్ల మహేష్ ఇందిరమ్మ కమిటి సభ్యులు,బాకీ ప్రకాష్, కప్పల కరుణాకర్, బాకీ బాలరాజ్ పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మత్స్యకారుల సంఘం రాష్ట్ర సెక్రటరీ పాశం నరసింహారావు

## కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ముమ్మరం చేసిన ప్రచారం




**మహేశ్వరం, నవంబర్ 08,(ప్రజా జ్యోతి)** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించాలని కోరుతూ జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి మత్స్యకారుల సంఘం రాష్ట్ర సెక్రటరీ పాశం నరసింహారావు పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీతోనే జూబ్లీహిల్స్ అభివృద్ధి సాధ్యమవుతుందని జూబ్లీహిల్స్ లో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తూ కరపత్రాలు వాల్ పోస్టర్లు పంచుతూ ప్రచారాన్ని పాశం నరసింహారావు ముమ్మరం చేశారు. గత పాలకులు జూబ్లీహిల్స్ అభివృద్ధి చేయడంలో విఫలమయ్యారని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే అన్ని విధాలుగా జూబ్లీహిల్స్ అభివృద్ధి జరుగుతుందని ఆయన అన్నారు. టిఆర్ఎస్ పార్టీ మభ్యపెట్టి ఎన్ని కుట్రలు చేసినా గెలుపు మాత్రం కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఆయన అన్నారు. అభివృద్ధి చేసి సంక్షేమ పథకాలు అందిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# విహెచ్పిఎస్ జిల్లా సమావేశాన్ని విజయవంతం చేయాలి

## రాష్ట్ర కార్యదర్శి నాగార్జున శ్రీనివాస్ చారి

## ఈనెల 12న షాద్నగర్ పట్టణంలో జిల్లా సమావేశం



**యాచారం, నవంబర్ 08 (ప్రజాజ్యోతి):** చేయూత పింఛనుదారులపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపును వీడాలని విహెచ్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి నాగార్జున శ్రీనివాస్ చారి చెప్పారు. ఈనెల 12న షాద్నగర్ పట్టణ కేంద్రంలో జరగనున్న విహెచ్పిఎస్ జిల్లా సమావేశాన్ని జయప్రదం చేయాలని శనివారం మంచాలలో మండల అధ్యక్షులు ఆస్వాల బాలరాజ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జున శ్రీనివాస్ చారి మాట్లాడారు. రెండేళ్లుగా పింఛనుదారులను కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. పింఛన్లు పెంచుతామని, వికలాంగులకు ఉచిత రవాణా కల్పిస్తామని, వికలాంగుల సంక్షేమ శాఖను విలీనం చేయకుండా చూస్తామని హామీలన్నీ తుంగలో తొక్కారని చెప్పారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ఉన్న కమిటీలను బలోపేతం చేసి కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెబుతామని చెప్పారు. సమావేశంలో పింఛన్దారులంతా అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# పట్నం రాజేందర్ రెడ్డి ఆశయ సాధనకు కృషి చేద్దాం

## - తెలంగాణ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య







**చేవెళ్ల నవంబర్ 08(ప్రజా జ్యోతి):**దివంగత పట్నం రాజేందర్ రెడ్డి ఆశ సాధనకు కృషి చేస్తామని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో దివంగత పట్నం రాజేందర్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని షాబాద్ మాజీ జెడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డితో కలిసి రాజేందర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం దివంగత రాజేందర్ రెడ్డి ఎంతో కృషి చేశారని తెలిపారు. వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. పి ఆర్ ఆర్ ట్రస్టు ద్వారా పేద ప్రజల కొరకు అనేక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రతి ఏటా రాజేందర్ రెడ్డి స్మారకార్థం జిల్లాస్థాయి క్రీడలను నిర్వహిస్తున్నామని ట్రస్ట్ చైర్మన్ పట్నం అవినాష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హలో కామ్రేడ్ చలో ఖమ్మం




## - డిసెంబర్ 26 న జరిగే బహిరంగ సభను విజయవంతం చేయండి

## - సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య

**చేవెళ్ల నవంబర్ 08(ప్రజా జ్యోతి):** డిసెంబర్ 26 వ తేదీన ఖమ్మంలో జరిగే సిపిఐ పార్టీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు. చేవెళ్ల మండల కేంద్రంలో సిపిఐ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జి రామస్వామి అధ్యక్షతన నాలుగు మండలాల కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య పాల్గొని మాట్లాడుతూ... 1925 డిసెంబర్ 26 వ తేదీన ఉత్తరప్రదేశ్లోని కాన్పూర్ ప్రాంతంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటు జరిగిందని తెలిపారు. సిపిఐ పార్టీ బడుగు బలహీన వర్గాల కోసం కర్షక కార్మిక శ్రేయస్సు కోసం సమ సమాజ స్థాపన కోసం ఎన్నో త్యాగాలు ఎన్నో పోరాటాలు ఎన్నో భూ పోరాటాలు ఎంతో మంది ప్రాణ త్యాగాలు చరిత్ర ఉన్న పార్టీ సిపిఐ పార్టీ అని తెలిపారు. ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు కార్యకర్తలు కార్మికులు కర్షకులు రైతులు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రభు లింగం జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్ల సత్యనారాయణ నాలుగు మండలాల కార్యదర్శులు సత్తిరెడ్డి సుధీర్ శ్రీనివాస్ శ్రీశైలం ఎండి మక్బుల్ బి కే ఎం యు జిల్లా అధ్యక్షులు అంజయ్య వడ్ల మంజుల జిల్లా కౌన్సిల్ సభ్యులు సుధాకర్ గౌడ్, ప్రజాసంఘాల నాయకులు కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

# సిఐటియు జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

- జిల్లా సహాయ కార్యదర్శి పెండ్యాల బ్రహ్మయ్య
- మండల కేంద్రంలో సిఐటియు జనరల్ బాడీ సమావేశం
- మండల సిఐటియు కన్వీనర్ గా చందు నాయక్ ఎన్నిక






**యాచారం, నవంబర్ 08 (ప్రజాజ్యోతి):** మండల సిఐటియు కన్వీనర్ గా చందు నాయక్ ను రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో శనివారం సిఐటియు జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. జిల్లా సహాయ కార్యదర్శి బ్రహ్మయ్య ఆధ్వర్యంలో సిఐటియు మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల కన్వీనర్ గా చందు నాయక్ ఏకగ్రీవంగా ఎన్నిక కాగా ఇతర 17 మంది సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం బ్రహ్మయ్య మాట్లాడారు. ఈనెల 10, 11 లో కాటేదాన్ లో జరిగే సిఐటియు జిల్లా 4వ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని ఈఎస్ఐ పీఎఫ్ వర్తింపజేయాలన్నారు. ఏళ్లుగా కార్మికులకు ఉద్యోగ భద్రత లేదని ఉద్యోగ భద్రత కల్పించడంతోపాటు క్రమబద్ధీకరించాలని అన్నారు. అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికుల అన్ని సమస్యలపై మహాసభ జరగనుందని అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కార్మిక లోకాన్ని కోరారు.

## కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సమర్థవంతంగా వినియోగించుకొని మత్స్యకార సంఘాలు మరింత ఆర్థిక పురోభివృద్ధి సాధించాలి

- చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి





**మొయినాబాద్: నవంబర్ 08 (ప్రజా జ్యోతి)**కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సమర్థవంతంగా వినియోగించుకొని మత్స్యకార సంఘాలు మరింత ఆర్థిక పురోభివృద్ధి సాధించాలని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి అభిలాషించారు. శనివారం నాడు రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మున్సిపాలిటీ చిలుకూరు గ్రామంలోని చెరువు వద్ద మత్స్యకార సంఘానికి జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ ద్వారా చేపలు పట్టడానికి అవసరమయ్యే పడవలను అందించారు. ఈ సందర్భంగా శ్రీ విశ్వేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ, గత 20, 30 ఏళ్ల క్రితం మత్స్యకార సంఘాలు లాభాల బాటలో పయనించాయని, ప్రస్తుతం మన రాష్ట్రంలో చేప పిల్లల ఉత్పత్తి లేని కారణంగా ఇతర రాష్ట్రాల నుండి చేప పిల్లలను తెచ్చి ఇక్కడ పెంచడం ఆర్థికంగా భారం అవుతుందని, అందువల్ల మత్స్యకార సంఘాలు లాభాలు ఎక్కువగా అర్థించడం లేదని పేర్కొన్నారు. మన రాష్ట్రంలో కూడా చేప పిల్లల ఉత్పత్తికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని అదేవిధంగా మత్స్యకార సంఘాలకు అవసరమయ్యే విధంగా ప్రస్తుత చట్టాలను మార్చి మత్స్యకారులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో చేవెళ్ల మాజీ శాసనసభ్యులు మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రకాష్, రాష్ట్ర కౌన్సిలర్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి రంగారెడ్డి జిల్లా నాయకులకు గున్నాల గోపాల్ రెడ్డి, యువ నాయకులు డాక్టర్ వైభవ్ రెడ్డి, మత్స్య సహకార సంఘం నాయకులు శ్రీరాములు ముదిరాజ్ , బిజెపి నాయకులు గరుగు రాజు, ముదిరాజ్మ రియు ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మత్స్యకార సంఘం తరపున తమకు ఉచితంగా బోట్లను అందించిన కొండ విశ్వేశ్వర్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు,

# గ్రామాబివృద్ధికి తనవంతు కృషిచేస్తా

- సొంత డబ్బులతో 12లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన
- యువనాయకులు షాపురం రాజు(మాణిక్యం)



మొయినాబాద్, నవంబర్ 08 (ప్రజా జ్యోతి ) రెడ్డిపల్లి గ్రామాబివృద్ధికి తనవంతు కృషిచేస్తానని యువనాయకులు షాపురం రాజు(మాణిక్యం)అన్నారు. మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలోని పలు వీధుల్లో సొంత నిధులు రూ. 12లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజల ఇబ్బందులు తొలగించాలనే ఉద్దేశంతో ప్రజా సౌకర్యం కోసం తన సొంత డబ్బులతో సీసీ రోడ్డు వేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. పేద ప్రజలకు నిత్యం అండగా ఉంటున్న షాపురం రాజు(మాణిక్యం)రెడ్డిపల్లి ప్రజలు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు మామిడి శ్రీనివాస్ రెడ్డి, ,కుండె అంజయ్య, కాంత్ రెడ్డి, చిన్నయ్య గారి సత్యనారాయణ రెడ్డి, మోర మల్లేష్ ,కుండె యాదగిరి, చిలుకూరి శ్రీశైలం,కుండె రాంచందర్, చాకలి నర్సిములు ,శంకరయ్య,కుండె గణేష్, కుండె సుధాకర్, షాపురం రాంచందర్, కావలి యాదగిరి, గడ్డం సామయ్య,సుజయ్య, పీ. సుధాకర్, ఇంద్రసేన రెడ్డి,గడ్డం రాములు, ఎర్ర బుచ్చయ్య, ఎర్ర వెంకటయ్య,చిలుకూరి రాములు, చిలుకూరి వెంకటేష్,యాదయ్య ,మొల్గారి మల్లేష్, మొల్గారి యాదయ్య, దప్పు శ్రీను, కత్తుల శంకరయ్య తదితర గ్రామ మహిళలు, యువకులు పాల్గొనారు.



## నూతన గృహ ప్రవేశ వేడుకల్లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ




**కుత్బుల్లాపూర్ నవంబర్ 8(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో చర్చ్ గాగిల్లాపూర్ నివాసులు గాలి విజయ్ భాస్కర్ రెడ్డి నూతన గృహ ప్రవేశ వేడుకల్లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేసారు.. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ సుధాకర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ జయరాజ్ రెడ్డి, నాయకులు స్లీవా రెడ్డి, సతీష్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, మురళి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా కొనసాగుతున్న అయ్యప్ప స్వాముల పాదయాత్ర



**చేవెళ్ల నవంబర్ 08(ప్రజా జ్యోతి):** శ్రీనివాసులు గురుస్వామి ఆధ్వర్యంలో చేపట్టిన పలుగుట్ట ఆంజనేయస్వామి దేవస్థానం అక్టోబర్ 12వ తేదీన శబరిమలై అయ్యప్ప స్వామి సన్నిధికి చేపట్టిన పాదయాత్ర విజయవంతంగా కొనసాగుతుంది . శనివారం అయ్యప్ప స్వాముల పాదయాత్ర పవిత్ర కావేరి నది ఒడ్డున ఉన్న శ్రీరంగం రంగనాథ స్వామి ఆలయానికి చేరుకున్నారు. పాదయాత్ర చేస్తున్న స్వాములకు నిజాంబాద్ పట్టణానికి చెందిన బిల్లా రమ్యకృష్ణ కిరణ్ కుమార్ (ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్) దంపతుల కుమారుడు సాయి సంకీర్తన కుమార్తె శ్రేష్ట భిక్ష అల్పాహారం ఏర్పాటు చేశారు. బిక్ష ఏర్పాటు చేసిన అన్నదాన ప్రభువు కుటుంబంపై స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ గురుస్వామి రాంప్రసాద్ స్వామి మల్లేష్ గురుస్వామి నస్కల్ వెంకటేష్ గురుస్వామి ధర్మరాజు స్వామి సుమన్ స్వామి లక్ష్మణ్ సేటు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మోమిన్ పేటలో ఘనంగా సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు రంగ రంగ వైభవంగా జరుపుకున్నారు



**మోమిన్ పే ట్ నవంబర్ 8 (ప్రజా జ్యోతి )** మోమిన్ పేటలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకుశనివారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఘనంగానిర్వహించారు. జిల్లా సీనియర్ నాయకులు వేమారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఒకరికొకరు స్వీట్లు పంచుకొని సీఎంజన్మదిన వేడుకలు నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు కొనింటి సురేష్, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ పి బాబు, బుచ్చి రాములు, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు వేమారెడ్డి, మాజీ ఎంపీపీ మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ నాయకులు వడ్ల శ్రీనివాస్, మాజీ కో ఆప్షన్ సభ్యులు బాగ్దాద్, సోమారపు రవి, మహంత స్వామి, మండల బీసీ సెల్ అధ్యక్షులు బందయ్య, రామకృష్ణారెడ్డి గిరిసింగ్, సుధాకర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, నరసింహారెడ్డి, ఘని, డైరెక్టర్ శేఖర్, శంకరప్ప, చంద్రయ్య, గోపాల్, శాంసన్, సంగమేశ్, రాజు, రవి, సిజ్జు, నాగయ్య, మాజీ ఉపసర్పంచ్ నరేష్, నరేష్ గౌడ్, కాశీనాథ్, మోతిలాల్, కుమ్మరి కృష్ణ, మల్లేశం యాదవ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చోరవతో గిరిజనులకు మంచినీటి పరిష్కారం

**- బోరు వేయించి తాండ వాసులకు దాహార్తిని తీర్చిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి**

**- ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన గిరిజన ప్రజలు**



**తలకొండపల్లి నవంబర్08 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని జూలపల్లి గ్రామానికి చెందిన సుక్కగుట్ట తాండలో గత కొన్ని రోజుల నుండి మంచినీటి సమస్యలతో గిరిజనులు బాధపడుతున్నారు. ఈ గిరిజనుల సమస్యలను జూలపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి కాంగ్రెస్ నాయకుల ఆకాంక్ష మేరకు శనివారం సుక్కగుట్ట తాండాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బోరు పాయింట్ చూయించి బోరు వేయించి గిరిజనుల దాహార్తిని తీర్చారు. ఈ సందర్భంగా గిరిజనుల మంచినీటి సమస్యలను తీర్చిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డికి తాండ వాసులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూలపల్లి మాజీ సర్పంచ్ వాడ్యాల జైపాల్ రెడ్డి,గౌతి రెడ్డి భాస్కర్ రెడ్డి,రంగా రెడ్డి,సురేందర్ రెడ్డి,రాజు నాయక్,వెంకటేష్ నాయక్,భిచ్చ నాయక్ తదితరులు ఉన్నారు.

# విద్యార్థిని అదృశ్యం.. మిస్సింగ్ కేసు నమోదు

**చేవెళ్ల నవంబర్ 08(ప్రజా జ్యోతి):** కాలేజీకి వెళ్లిన విద్యార్థిని అదృశ్యమైన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పామెన వార్డుకు చెందిన షాపురం అమృత భర్త వెంకటయ్య వయసు 42 సంవత్సరాలు. వారి చిన్న కుమార్తె అయినటువంటి షాపూరం అంకుశ వయసు 19 సంవత్సరాలు. స్టూడెంట్. 6 వ తేదీన తన తండ్రి వెంకటయ్య పట్నం మహేందర్ రెడ్డి ఆసుపత్రిలో ఉండగా టిఫిన్ ఇచ్చి ఉదయం 10 గంటలకు తన కాలేజీ చైతన్య జూనియర్ కాలేజ్ కి వెళ్తానని చెప్పి వెళ్లిందని రాత్రి ఏడు గంటలైనా తాను ఇంటికి రాకపోవడంతో కాలేజీకి ఫోన్ చేసి తెలుసుకోగా కాలేజీకి కూడా రాలేదని తెలిపారు. చుట్టుపక్కల బంధువుల దగ్గరకు తన గురించి ఆ వెతికిన ఆచూకీ లభించలేదు. ఇట్టి విషయంపై పోలీసులకు షాపూరం అమృత ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులు

**-అండగా నిలిచిన చేవెళ్ళ ప్రాంతం మాజీ సర్పంచులు**

**-కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మార్పీఎస్ నాయకుడు ఆనంద్ కుమార్**



**తాండూరు నవంబర్ 8 ప్రజా జ్యోతి :-** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పట్టణం మీర్జాగూడ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు చేవెళ్ల ప్రాంతంలోని వివిధ గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులు రూ 1,20 వేల సహాయంతో పాటుగా ఏడాదికి సరిపడా రేషన్ సరుకులు కూడా అంద జేయడం సంతోషకరమైన విషయమని చెప్పారు. యాలాల మండలం హాజీపూర్ గ్రామానికి చెందిన ఓ కుటుంబం తల్లిదండ్రులు ఇద్దరినీ కోల్పోయి అనాథలుగా మిగిలిన ఆ చిన్నారులు భవాని, శిరీష లకు స్థానికుల సహాయం లేకపోయినా మేమున్నామంటూ చేవెళ్ల ప్రాంతం గొల్లపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, కందికొండ మాజీ సర్పంచ్ విగ్నేష్, మరి కొంతమంది మాజీ ప్రతినిధులు గొప్ప మనసుతో సహాయం అందించడం ఆదర్శనీయమన్నారు. అదేవిదంగా ఏడాదికి సరిపోయే నిత్యవసర సరుకులు కూడా అందించిన గొప్ప మనసున్న మానవత్వం కలిగిన వారిని మర్చిపోలేమన్నారు. ఇంతటి గొప్ప మనసున్న మాజీ సర్పంచ్లకు, అలాగే సుమన్ టీవీ ప్రతినిధులకు ఎమ్మార్పీఎస్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు అంటూ చెప్పారు.

# వడ్డెరల సంక్షేమమే మా సంకల్పం సీతక్క, పొంగులేటి

**జాతీయ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వడ్డెరల ఆత్మీయ సమ్మేళనం**



**కుత్బుల్లాపూర్ నవంబర్ 8(ప్రజా జ్యోతి)** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని బోరబండ జయశంకర్ కమ్యూనిటీ హాల్లో జాతీయ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో వడ్డెరల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా%-%శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క), రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మైనారిటీ శాఖ మంత్రి అజారుద్దీన్, డిప్యూటీ స్పీకర్ రామచంద్రూ నాయక్, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జేరిపాటి జైపాల్, ఎంఐఎం ఎమ్మెల్సీ మీర్జా ఎఫ్ఫెనెండి, జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ లు హాజరయ్యారు. జాతీయ వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు పిట్ల శ్రీధర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వడ్డెర సమాజానికి సంబంధించిన పలు కీలక డిమాండ్లను వివరించారు. వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చడం, ప్రతి వడ్డెరకు ఉచిత లేబర్ కార్డులు, 50 ఏళ్ల పైబడిన వారికి పింఛన్లు, ప్రమాద బీమా, వడ్డెర గురుకులాల స్థాపన, ఉచిత వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, వడ్డెర కార్పొరేషన్‌కు 1000 కోట్ల బడ్జెట్, మైనింగ్ మరియు ప్రభుత్వ పనుల్లో 20% రిజర్వేషన్, క్రషర్లు, కంప్రెసర్లు, జెసిబీలకు 50% సబ్సిడీ, భూముల కేటాయింపు, మౌలిక వసతులు, రాజకీయ ప్రాధాన్యం వంటి 14 ప్రధాన డిమాండ్లను వారు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, "రక్తం చెమట చిందించి రాళ్లను కొట్టి నిర్మాణాలకు పునాది వేసిన వడ్డెర్లు హైదరాబాద్ అభివృద్ధికి వెన్నెముక లాంటి వారన్నారు. పీజేఆర్ కాలంలో వడ్డెర్లకు ఇళ్ల పట్టాలు ఇచ్చారని, కానీ టీఆర్ఎస్ పాలనలో అవి రద్దయ్యాయన్నారు. ఇప్పుడు పక్కా ఇళ్లు కట్టించే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిది" అని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, "హైదరాబాద్‌లో వడ్డెర్లకు 5 ఎకరాల స్థలం కేటాయిస్తామని, లేబర్ కార్డులు, ప్రమాద బీమా పథకాలు త్వరలో అమల్లోకి వస్తాయన్నారు. మంత్రి అజారుద్దీన్, "వడ్డెరల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. మంత్రులు, ప్రజాప్రతినిధులు అందరూ ఏకస్వరం గా వడ్డెర సంఘం డిమాండ్లు న్యాయమైనవని వాటిని అంగీకరించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ వడ్డెర సంఘం నాయకులు వల్లెపు శివకుమార్, గుంజ రేణుక, వేముల యాదయ్య, వల్లెపు నరసింహారావు, పల్లపు సమ్మయ్య, గుంజ నారాయణ, బత్తుల లక్ష్మీకాంతయ్య, వేముల భరత్, బోదాసు రవి, వేముల సత్యం, పల్లపు రమేష్, జెరిపాటి రాజు, వల్లెపు గిరీష్, గుంజ ఆంజనేయులు, దండగుల శేఖర్, బండారి కుమార్, బోదాసు కృష్ణం రాజు తదితరులు పాల్గొన్నారు.

# సేవా సంస్థల సహాయాన్ని నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలి

**- మేడ్చల్ జిల్లా వికలాంగుల సంఘం అధ్యక్షులు మెరుగు శివకృష్ణ**

**కూకట్ పల్లి, నవంబర్ 08 (ప్రజా జ్యోతి) :** పేదలు సేవా సంస్థల సహాయాన్ని సద్వినియోగం చేసుకొని వారి సేవలను గుర్తుంచుకోవాలని మేడ్చల్ జిల్లా వికలాంగుల సంఘం అధ్యక్షులు మెరుగు శివకృష్ణ అన్నారు. సిద్దిపేట జిల్లా చిట్యాల మండలానికి చెందిన పోచయ్య అనే 70 సంవత్సరాల వృద్ధుడు షుగర్ వ్యాధి వల్ల కాలును తీసేశారు. సంవత్సరం పాటు కాలు లేదని పోచయ్య ఎంతో బాధపడ్డాడు తను మరల ఎవరి సహాయంం లేకుండా నడవాలని అనుకున్నాడు. దీనితో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మెరుగు శివకృష్ణను సంప్రదించి తనతో విన్నవించుకున్నాడు. తన బాధను విన్న శివకృష్ణ రాష్ట్ర అధ్యక్షులు కిరణ్ గుత్తికొం డతో చర్చించి భారత్ వికాస్ చారిటబుల్ ట్రస్ట్ ను కోరారు. కూకట్‌పల్లి భారత్ వికాస్ పరిషద్ చారిటబుల్ ట్రస్ట్ సహాయ సహకారులతో కృత్రిమ కాలును పోచయ్యకు మేడ్చల్ జిల్లా వికలాంగుల అధ్యక్షులు మెరుగు శివకృష్ణ పెట్టించారు. ఈ సందర్భంగా తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కిరణ్ గుత్తికొండ మాట్లాడుతు నిరుపేదలకు తోచిన రీతిన సాయ మందించడం లోనే ఆత్మసంతృప్తి కలుగుతుందని, ఎంత సంపాదించామన్న దానికంటే ఎందరికి సాయం చేశామన్నదే ముఖ్యమని అన్నారు. భారత్ వికాస్ పరిషద్ చారిటబుల్ ట్రస్ట్ నిరుపేదలకు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. అనంతరం ట్రస్టు సభ్యులైన నరేందర్, మధు, స్వామి రఘును టీవీ హెచ్ ఎస్ఎస్ కమిటీ సభ్యులు శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు పెద్దగొల్ల నాగరాజు, మహిళా నాయకురాలు యశోద పాల్గొన్నారు.




# కార్తిక మాసం ఆధ్యాత్మికత, భక్తి, సేవలకు ప్రతీక

**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**మణికొండలో కార్తిక దీపోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్, నవంబర్ 08 (ప్రజా జ్యోతి)** కార్తిక మాసం ఆధ్యాత్మికత, భక్తి, సేవలకు ప్రతీక అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండ వాసవి సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం సాంప్రదాయబద్ధంగా నిర్వహించే కార్తిక దీపోత్సవం ఈ సంవత్సరం కూడా మణికొండ వాసవి సంఘం వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అల్కాపురి టౌన్‌షిప్‌లోని మహాత్మా గాంధీ పార్క్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే శ్రీ ప్రకాశ్ గౌడ్, మణికొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్, మాజీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి పూజలు చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు కార్తిక దీపాలను వెలిగించి శివుని స్మరించుకుంటూ భక్తి భరిత వాతావరణాన్ని సృష్టించారు. శివనామస్మరణలతో ప్రాంగణం మార్మోగింది. వాసవి సంఘం సభ్యులు, స్థానిక ప్రజలు, మహిళలు, పిల్లలు ఉత్సాహంగా పాల్గొని దీపోత్సవాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్తిక మాసం ఆధ్యాత్మికత, భక్తి, సేవలకు ప్రతీక అని, ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో సానుకూలతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి సంఘం నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**- అలుపెరుగని జననేత ప్రజల కష్టాల్లోంచి పుట్టిన నాయకుడు రేవంత్ రెడ్డి**
**- రేవంత్ రెడ్డి అధ్వర్యంలోనే తెలంగాణ రాష్ట్రం సుభిక్షం**
**- ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షల వెల్లువలు..**
**- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి**



**తలకొండపల్లి నవంబర్ 07 (ప్రజాజ్యోతి):** ప్రజల కష్టాల నుంచి పుట్టిన గొప్ప నాయకుడు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత ఆయనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు.ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని జూబ్లీ హిల్స్‌లోని యూసుఫ్ గూడలో కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల అధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించార ు.అభిమానులు ,కార్యకర్తలు ప్రత్యేకంగా తయారు చేయించిన కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ పటిష్టమైన ప్రజాస్వామ్యం. .ప్రజల హక్కులకు రక్షణ..సామాజిక న్యాయం..సమాన అవకాశాలు. .ఆధునిక అభివృద్ధి..వీటిని ఈ దేశ ప్రజలకు అందించాలన్న గొప్ప నిర్ణయంతో ముందుకు సాగుతున్న దేశాధినేత రాహుల్ గాంధీకి అండగా సాగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ ప్రయాణం ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా ఈ జన్మదినం నుండి ఇంకా ముందుకు సాగాలని రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి తెలిపారు.కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలందరి తరుపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు..ఈ కార్యక్రమంలో తలకొండపల్లి పిఏసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శతాబ్ది టౌన్‌షిప్ మేనేజింగ్ డైరెక్టర్ కాసు శ్రీనివాస్ రెడ్డి,చుక్కాపూర్ మాజీ ఎంపీటీసి దాసరి యాదయ్య,పడకల్ మాజీ ఎంపీటీసి జోగు రమేష్,పడకల్ మాజీ ఉప సర్పంచ్ శ్రీశైలం,కాంగ్రెస్ పార్టీ నాయకులు అవాంచ నరసింహా రెడ్డి,జగ్గారెడ్డి,పుట్టపాండు తదితరులు ఉన్నారు.



# నూతన అడ్వికేట్ గా పదోన్నతి పొందిన రవి కుమార్

## శుభాకాంక్షలు తెలిపిన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

**పరిగి, నవంబర్ 08 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు జేఏసీ రవి కుమార్ నూతన ఎన్రోల్ మెంట్ అడ్వికేట్ పత్రాన్ని అందుకున్న సంద ర్భంగా మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి తో మర్యాద పూర్వకంగా కలిసారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి చేతుల మీదుగా ఎన్రోల్ మెంట్ అడ్వికేట్ పత్రాన్ని జేఏసీ రవి కుమార్ అందుకున్నారు. అదేవిధం గా రవి కుమార్ కు మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.



# ముజాహిద్ పూర్ సంస్థానం అజేయుడు 'ముజాహిద్ అయినుల్ ముల్క్' నిర్మించిన సాంస్కృతిక వారసత్వం

**- (ముజాహిద్) అజేయ బిరుదు గుర్తుగా ఈ ప్రాంతాన్ని 1600 శతాబ్దంలో ముజాహిద్ పూర్ సంస్థానంగా ఏర్పాటు**
**- ఇబ్రాహీం పూర్ వరకూ విస్తరించిన ముజాహిద్ పూర్ పర్గానా (సంస్థానం)**
**- హైదరాబాద్ లోని "మక్కా మసీదు" శిల్పకళను తలపించే శైలి ఈ కోట నిర్మాణానికి ప్రత్యేకత**
**- చెరువులో పర్షియన్ శైలిలో నిర్మించిన మూడు అంతస్తుల "షికార్గా" (విశ్రాంతి మండపం, తీర మండపం)**
**- వ్యవసాయ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా, పీర్జాదా వంశం**
**- పీర్జాదా వంశ కుటుంబంలోని స్త్రీలు ప్రజల్లో అపార గౌరవాన్ని పొందారు.**
**- ఈ కారణంగా పీర్జాదా భార్యను ముస్లింలు "బేగం సాయిబా", హిందువులు "అక్కమ్మ" అని ప్రేమగా పిలిచే వారు.**
**- ఆమె గౌరవార్థమే ముజాహిద్ పూర్ చెరువు నేటికీ "అక్కమ్మ చెరువు" గా ప్రసిద్ధి చెందింది**

**పరిగి, నవంబర్ 08 (ప్రజాజ్యోతి) :**వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ముజాహిద్ పూర్ హైదరాబాద్ చరిత్రలో ప్రత్యేక గుర్తింపుతో నిలిచిన సంస్థానం, కుతుబ్‌షాహీ యుగంలోని ప్రజాసేవ, పరిపాలన, శిల్పకళల సమ్మేళనంగా నిలుస్తుంది. కుతుబ్ షాహీ వంశం నాలుగో రాజు అలాగే హైదరాబాద్ నగర స్థాపకుడు ముహమ్మద్ కులీ కుతుబ్ షా దగ్గర ముఖ్యమంత్రిగా పనిచేసిన ముజాహిద్ అయినుల్ ముల్క్ (ప్రపంచ అజేయుడు అనే అర్థం కలిగిన బిరుదు పొందారు. ముజాహిద్ అనగా ధర్మయోధుడు, అజేయుడు, న్యాయ సంకల్పంతో పోరాడే వాడు అని అర్థం. అదేవిధంగా అమూల్యమైన కీర్తి, అజేయత్వం సూచించే బిరుదుగా ఆయనకు అందింది. అయినుల్ ముల్క్ = రాజ్యానికి కళ్లు, రక్షకుడు అర్థం కలదు. ఈ రెండింటి కలయికతో ఏర్పడిన బిరుదు ఆయన రాజకీయ ధైర్యం, పరిపాలనా నైపుణ్యం, న్యాయాధికారాన్ని ప్రతిబింబిస్తుంది.) దక్కన్ ప్రాంతంలోని కొంత భూమిని అప్పటి హాలీ సిక్కా రూ. 2,530/- చెల్లించి కొనుగోలు చేశారు.తన ఈ అజేయ బిరుదు గుర్తుగా ఈ ప్రాంతాన్ని 1600 శతాబ్దంలో ముజాహిద్ పూర్ సంస్థానంగా ఏర్పాటు చేశారు.ఇబ్రాహీం పూర్ వరకూ విస్తరించిన ముజాహిద్ పూర్ పర్గానా (సంస్థానం)లో, సుమారు ఐదు ఎకరాల విస్తీర్ణంలో తూర్పున చిన్న ద్వారం, పడమర వైపు భారీ ముఖద్వారం, దానిపై భయంకర సింహ ముఖాలులతో సైనికులు పహారా కాస్తూ ఉండే విధంగా బురుజులు మొదలగు ఏర్పాట్లు చేస్తూ ఒక అద్భుతమైన "దర్బార్" (కోట) ను నిర్మించారు, సైనికులు, గుఱ్ఱాల కోసం ప్రత్యేక గదులు, శిక్షణ స్థలాలు"ఆ కాలంలోని సైనిక ప్రతిభను ఇవన్నీ ప్రతిబింబిస్తున్నాయి. హైదరాబాద్ లోని "మక్కా మసీదు" శిల్పకళను తలపించే శైలి ఈ కోట నిర్మాణానికి ప్రత్యేకతను ఇచ్చింది.తన కూతురి వివాహం సందర్భంగా, ఈ సంస్థానాన్ని ఆమెకు కట్నంగా బహూకరిస్తూ, ఆమెను దక్కన్ ప్రాంతంలో ఉన్న ప్రఖ్యాత సూఫీ వంశస్థుడు శ్రీ "హజరత్ పీర్ సయ్యద్ ఖాజా బందనవాజ్ గెసుదరాజ్ హుస్సైని ఖిబ్లా" (రజియల్లాహు అనుహు) కుమారుడు పీర్జాదా సయ్యద్ షా అలీ హుస్సైని ఖిబ్లా తో 1230 హిజ్రీలో వివాహం జరిపారు.1230 హిజ్రీలో తన కూతురి వివాహంలో ఈ సంస్థానాన్ని పెళ్లి కట్నంగాపీర్జాదా సయ్యద్ షా అలీ హుస్సైని ఖిబ్లా కి బదిలీ చేయడంతో ముజాహిద్ పూర్ పర్గానా "సూఫీ వంశ" పరిపాలనలోకి ప్రవేశించింది.ఈ వివాహం అనంతరం, పీర్జాదా సయ్యద్ షా అలీ హుస్సైని కి మక్తా(రాజా సేవలకు ప్రతిగా ఇచ్చిన భూభాగం) హక్కులు మాత్రమే కాకుండా, దేశ్ముఖ్, దేశ్పాండ్య, దస్బంద్, పట్వారీ, పోలీస్ పటేల్, ముఖద్దమి(న్యాయ విచారణ) హక్కులు, అలాగే చెరువులు, కుంటలు, కాలువలు, నీటి ఆదాయాల వసూళ్లు, ప్రభుత్వ సేవా హక్కులు, 80 మంది సైనికులతో సహా సంపూర్ణ న్యాయ పరిపాలనా హక్కులు శాశ్వతంగా బదిలీ చేయబడ్డాయి. పంచబాగ్‌లోని ద్రాక్ష, మామిడి, అరటి, నిమ్మ, కొబ్బరిచెట్ల తోటలు కూడా ఈ వారసత్వంలో భాగమయ్యాయి.

వ్యవసాయ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా, పీర్జాదా వంశం ముజాహిద్ పూర్ చెరువు, ఐనాపూర్ చెరువు, ఇబ్రాహీంపూర్ చెరువు, గండి చెరువు, మైలారం చెరువు, దోర్నాల పల్లి చెరువు, ముజాహిద్ పూర్ నడిమి చెరువు మొదలగు వంటి అనేక నీటి వనరులను త్రవ్వించి పల్లె జీవనాన్ని బలపరిచింది.ముఖ్యంగా, ముజాహిద్ పూర్ చెరువులో పర్షియన్ శైలిలో నిర్మించిన మూడు అంతస్తుల "షికార్గా" (విశ్రాంతి మండపం, తీర మండపం) ఆ కాలపు రాజ్య శాస్త్రం, ఆధ్యాత్మికతకు నిదర్శనం. శ్రీ పీర్జాదా సయ్యద్ షా అలీ హుస్సైని చెరువు దగ్గరకు సేదతీరడానికి వచ్చినప్పుడు "నమాజ్ ఖజా" కాకుండా ఉండేలా ఈ మండపం ప్రత్యేకంగా నిర్మించబడింది.గోల్కొండ పతనానంతరం మొఘల్ పాలన బలపడిన సమయంలో కూడా ఈ సంస్థానం హక్కులు యథాతథంగా కొనసాగాయి. ఔరంగజేబు కాలంలో దక్కన్ సుబేదార్ అయిన శ్రీ ఖాన్-ఇ-జహాన్ రుస్తుం దిల్ ఖాన్ 1345 హిజ్రీలో జారీ చేసిన మొఘల్ ఫర్మాన్ ద్వారా పీర్జాదా కుటుంబ హక్కులను తిరిగి ధృవీకరించారు. చివరి నిజాం ఉస్మాన్ అలీ ఖాన్ పాలన వరకు ముజాహిద్ పూర్ సంస్థానాన్ని ఇదే వంశం పరిపాలించింది.ఈ వంశపు నైతికత, ప్రజాసేవ కారణంగా ఈ కుటుంబంలోని స్త్రీలు ప్రజల్లో అపార గౌరవాన్ని పొందారు. ఈ కారణంగా పీర్జాదా భార్యను ముస్లింలు "బేగం సాయిబా", హిందువులు "అక్కమ్మ" అని ప్రేమగా పిలిచే వారు. ఆమె గౌరవార్థమే ముజాహిద్ పూర్ చెరువు నేటికీ "అక్కమ్మ చెరువు" గా ప్రసిద్ధి చెందింది.ఇప్పటికీ కాలక్రమేణ పర్గాణాలో ఏర్పడిన కొత్త గ్రామాలలో సైనికుల పహారా కోసం ఏర్పాటు చేసిన ఎత్తైన బురుజులు ఇప్పటికి ముజాహిద్ పూర్ నుండి ఇబ్రహీం పూర్ (పరిగి సరిహద్దు)వరకు ఉన్నాయి. ఇవి అప్పటి పర్గానా సైనిక రక్షణ వలయానికి నిదర్శనం.ఆధునిక కాలంలో ఈ వంశం తమ చారిత్రక వారసత్వాన్ని మరింతగా నిలబెట్టింది."శ్రీ







పీర్జాదా సయ్యద్ అసదుల్లా హుస్సైని బందానవాజీ" ప్రజల్లో నీతిమూల్యాలను స్థాపించడంలో ముందుండి,"గ్రామ ముస్లింలచే ప్రతిజ్ఞ" చేయించిఐదు పూటల నమాజ్ పాటించాలి,అల్లా ధ్యానం చేయాలిఖురాన్ పఠించాలిమొహమ్మద్ ప్రవక్త సూక్తులను అనుసరించాలిఅని నిబంధించి, రాజ్యభవనమైన ముజాహిద్ పూర్ దర్బార్ (కోట)ను "మసీదు" గా మార్పు చేశారు.అది నేటికీ గ్రామ ఆధ్యాత్మిక కేంద్రంగా నిలిచింది.శ్రీ పిర్జాదా సయ్యద్ షా అలీ హుస్సైని "టూంబ్" ముజాహిద్ పూర్ గ్రామంలో "గుంటం పీర్ల దర్గా" గా,"షా అలీ హజత్" దర్గా గా ప్రసిద్ధి.ప్రస్తుతం వారి వారసుడు శ్రీ సయ్యద్ అంజద్ హుస్సైని బందానవాజీ (పాషా) ముజాహిద్ పూర్ గ్రామంలో నివాసం ఉండి, పూర్వీకుల సేవా సంప్రదాయాన్ని కొనసాగిస్తూ సంస్థాన వారసత్వాన్ని గౌరవంగా కాపాడుతున్నారు.ముజాహిద్ పూర్ సంస్థానం చరిత్ర ఒకే వంశ కథ కాదుపాలనా హక్కులు, భూముల బదిలీలు, చెరువుల నిర్మాణం, సామ్రాజ్యాల ధృవీకరణలు, సూఫీ సంప్రదాయం, ప్రజా సేవలు ఏకకాలంలో కలసి ఉన్న ఒక అరుదైన వారసత్వం.ఈ సంస్థానం అజేయుడి బిరుదుతో ప్రారంభమై,కుతుబ్‌షాహీ ు మొఘల్ ు నిజాం మూడూ పాలన యుగాల్లో గుర్తింపు పొందింది.మొత్తం మీద, ముజాహిద్ పూర్ సంస్థానం కేవలం చరిత్ర కాదు ు అది యోధత్వం, సూఫీ సాంప్రదాయం, ప్రజాసేవ, పరిపాలనా నైపుణ్యం, అలాగే హైదరాబాద్ సంస్కృతికి నిలువెత్తు నిదర్శనం.